



Rs 1P50



యస్. మిహాల్కోవ్

# బండినుండి వ్యోమనౌకకు






"ప్రగతి" ప్రచురణాలయం
మాస్కో









దూర ప్రయాణం చేసే మనుషులు
పూర్వం బండ్లో వెళ్లేవారలు.

యిపు డిరవయ్యవ శతాబ్ది రాగా
మోటరుబండ్లో పోదురు బాగా.





















నగర వీధిలో సందడి చేస్తూ
ఈలలు వేస్తూ, రొద కలిగిస్తూ,

మోటరు సైకిల్, బస్సులు, కార్లు
దూసుక పోతాయ్ వందలు వేలూ.










యిది పొగబండీ నడచెను మెల్లగ
పెట్టెలలోనా మనుషులు యెక్కగ

దారిమధ్యలో కావాలంటే
యెక్కా వచ్చును దిగనూ వచ్చును.












మరి యిపుడేమో కరెంటు రైళ్లూ
కన్నూ మిన్నూ కానక వెళ్లూ.

రెండే మాటలు చెప్పేలోగా
యిదుగో స్టేషన్ – దిగు దిగు త్వరగా!








МОСКОВСКОЕ ВРЕМЯ
17 ч 44 м









యిలాంటి ఓడలు గంగిరెద్దులై
మెల్లగ కదలెను కడలి అలలపై.

నెలలకు నెలలే పయనం సాగెను —
తదుపరి ఆవిరి నౌకలు వచ్చెను.
















నేటి ఓడ లివి బ్రహ్మాండమ్ములు
సముద్రములపై తేలు పురమ్ములు.

నీటి విమానం వేగం చూడుము
ఆశ్చర్యంతో పొగడెను జగము.




ШОТА РУСТАВЕЛИ









వేడి గాలితో బెలూను లేచెను
గాలికి అటునిటు కొట్టుకపోయెను.

మానవ బుద్ధికి కొత్తవి తోచెను
యెగరాలని కోరిక హెచ్చెను.







ఒకొక్క యేడే దొర్లిపోయినవి
జెట్ విమానములు యిపుడు వచ్చినవి.

కూర్చో బాబూ, కాఫీ త్రాగుము
యిదేమిటండోయ్? ముగిసె ప్రయాణము!









СССР















యిదే యిదే మన మెదురుచూసినది
భూమిని చుట్టే వ్యోమనౌక యిది.





బండినుండి యీ వ్యోమనౌకకూ
అద్భుత కథ యిది, కాదా బాబూ?












అనువాదం: రాచమల్లు రామచంద్రారెడ్డి

చిత్రాలు: వి. స్తత్సేన్‌స్కి, వై. కోలుషెవ్

ఫోటోలు: యన్. రహ్మనోవ్

© అనువాదమూ, చిత్రాలూ "ప్రగతి" ప్రచురణాలయం 1975

సోవియట్ యూనియన్‌లో ముద్రింపబడింది

రెండవ ముద్రణ





М $\frac{70801\text{-}569}{014(01)\text{-}79}$ без объявл. 4803010102

**С. Михалков**

ОТ КАРЕТЫ ДО РАКЕТЫ

*на языке телугу*

Перевод сделан по книге
С. Михалков. «От кареты до ракеты»
Изд. «Малыш», 1970 г.







